క్లుప్తంగా

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

గుత్తి: కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు అన్నారు. పట్టణంలోని వసుధా ఫంక్షన్ హాల్లో శనివారం మున్సిపల్ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ దీర్ఘకాల సమస్యలపై కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం(సీఐటీయూ) అధ్యక్షుడు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బెడ్లు వితరణ

బుక్కరాయసముద్రం: స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రంలోని ఓపీ విభాగానికి వడియంపేటకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్‌నేత అనంత వెంకటరెడ్డి తండ్రి దాదిరెడ్డి జ్ఞాపకార్థం 3 బెడ్లను శనివారం ఎంపీపీ సునీత, ఎంపీడీఓ శోభారాణి చేతుల మీదుగా అందజేశారు. త్వరలో ఆసుపత్రికి ఇన్వర్టర్‌ను మంజూరు చేస్తామని ఎంపీపీ పేర్కొన్నారు. సీహెచ్‌ఓ మోహన్, పీహెచ్‌ఎన్ చెన్నమ్మ, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు కళలు అవసరం



చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులు

గార్లదిన్నె: దేశ పురోభివృద్ధికి విద్యతో పాటు కళలు ఎంతో అవసరమని ఎంఈఓ వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. శనివారం మర్తాడులో నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మనిషి సృజనాత్మక జీవితానికి కళలు, సాహిత్యం ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఆట పాటలతో పాటు కళలు అభ్యసించాలని, అప్పుడే పరిపూర్ణమైన వ్యక్తులు అవుతారన్నారు. ముంబయి మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్ వారు గత నెలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలతో పాటు పురస్కారాలు పొందడంతో వారిని అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం నాగరాజు, ఉపాధ్యాయులు వెంకటరమణ, వసుంధర, ఆదినరసమ్మ, పీసీ చైర్మన్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దవడుగూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు పొందిన చిట్టూరు వీఆర్వో నిరంజనరెడ్డిని రెవెన్యూ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో నిరంజన్‌రెడ్డి సేవలను వక్తలు కొనియాడారు. కార్యాక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ముస్లింల ఆత్మీయ సమ్మేళనం

గుంతకల్లుటౌన్: పోర్టర్స్‌లైన్ దర్గా ఆవరణలో ఆదివారం ఉదయం జరిగే ముస్లింల ఆత్మీయ సమ్మేళనానికి ముస్లిం సోదర, సోదరీమణులు భారీ సంఖ్యలో తరలిరావాలని మైనార్టీ నాయకులు శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ముందుగా పట్టణంలోని జి.కొట్టాల రోడ్డులో ముస్లింల స్మశానవాటిక (ఖబరస్తాన్)కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి భూమిపూజ చేస్తారని తెలిపారు. అనంతరం ఫాతెహా కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

మోడల్ పరీక్షలతో మనోధైర్యం



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

గుంతకల్లు రూరల్: ప్రధాన పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల్లో మోడల్ పరీక్షలు మనో ధైర్యాన్ని నింపుతాయని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్‌బాబు మాట్లాడుతూ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతోనే మోడల్ పరీక్షల నిర్వహణకు శ్రీకారం చుట్టామన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలి



శింగనమలలో సిద్ధం సభ పోస్టర్లు విడుదల చేస్తున్న సమన్వయకర్త వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి



బుక్కరాయసముద్రంలో పర్యటిస్తున్న సమన్వయకర్త వీరాంజనేయులు

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు

శింగనమల: రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రామాలయంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనలాంటి సామాన్య కార్యకర్తను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. అందరం కలసికట్టుగా పని చేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. అనంతపురంలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ జగనన్న విద్యావంతుడైన వీరాంజనేయులును సమన్వయకర్తగా నియమించారని, ఆయన విజయానికి సమష్టిగా కృషి చేద్దామన్నారు. సిద్ధం బహిరంగసభ కు మండలం నుంచి భారీగా తరలిరావాలని కోరారు. అనంతరం సిద్ధం సభ పోస్టర్లు విడుదల చేశారు. ఆదివారం శివపురం, సీ.బండమీదపల్లి, చక్రాయిపేట, పోతురాజుకాల్వ, పెరవలి, జలాలపురం, జూలాకాల్వ, అలంకరాయునిపేట, సలకంచెర్వు, కొరివిపల్లి, చీలేపల్లి, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి, ఈస్ట్ నరసాపురం, చిన్నమట్లగొంది, పెద్దమట్లగొంది, సోదనపల్లిలో పర్యటిస్తామన్నారు. ఎంపీపీ యోగేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు బొమ్మన గోపాలురెడ్డి, ఆదినారాయణ, వెంకట్రాముడు, నాయకులు రంగస్వామి, ఎస్‌పీ నారాయణరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, కొండయ్య, నాగన్న, ఎం. నవీన్‌కుమార్, వైస్ ఎంపీపీ నరసింహులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ నారాయణ, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లలిత కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

బుక్కరాయసముద్రం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజినేయులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి పర్యటించారు. ముందుగా సచివాలయం వద్ద ఉన్న పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీకేఎస్‌లో సమన్వయకర్తకు టపాసులు పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమన్వయకర్త వీరాంజనేయులు మాట్లాడుతూ సీఎం జగనన్న అర్హులు పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ఇంటి వద్దే పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. వలంటీర్లు అర్హులకు ఏఏ పథకాలు కావాలో వారే దరఖాస్తు చేసి సంక్షమ పథకాలు ప్రజలకు చేరువేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే ప్రభుత్వ కార్యాలయాలు చట్టూ తిరిగేవారన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులకు లంచాలు ఇవ్వనిదే పథకాలు అందని పరిస్థితి ఉండేదన్నారు. జగనన్న పైసా లంచం లేకుండా నేరు లబ్ధిదారుల ఖాతాల్లో పథకాల నగదు జమ చేస్తున్నారన్నారు. మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ పని చేద్దామని శ్రేణులను తెలిపారు. జెడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచులు, ఎంపీటీలు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యాడికి తహసీల్దార్‌గా మోహనవల్లి



యాడికి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌గా మోహనవల్లి శనివారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో పని చేస్తున్న ఆమెను ప్రభుత్వం ఇక్కడికి బదిలీ చేసినది. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు రెవెన్యూ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

క్యాంపస్ డ్రైవ్‌లో ఎస్ఎస్‌జీఎస్ విద్యార్థుల ప్రతిభ



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

గుంతకల్లు: స్థానిక శంకరనందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 21 మంది కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ కేసీ హరి, ప్రిన్సిపాల్ గోపాల్ తెలిపారు. శనివారం కళాశాలలో బెంగళూరుకు చెందిన ప్రముఖ డెక్స్ టెరిటీ గ్లోబల్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవ్‌లో పలు జిల్లాల నుంచి దాదాపు 200 మంది కిపైగా విద్యార్థులు హాజరయ్యారు. టెక్నికల్ రౌండ్, గ్రూప్ డిస్కషన్, హెచ్‌ఆర్ రౌండ్, మౌఖిక పరీక్షల్లో తమ కళాశాల నుంచి 21 మంది, ఉరవకొండ, ఆదోని కళాశాలకు చెందిన మరో ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో కెరియర్ ప్రమోషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వరప్రసాద్, పీఆర్‌ఓ బసెట్టి క్రిష్ణయ్య, అధ్యాపకుడు డాక్టర్ పీ.గోపీ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పామిడిలో పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి

పామిడి: పట్టణంలోని టీసీ హైస్కూల్, పంచాయతీ కార్యాలయం, నాగిరెడ్డి కాలనీ, అంబేడ్కర్ కాలనీలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని సౌకర్యాలపై ఆయన అధికారులతో ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈసందర్భంగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలించారు. ఈఓఆర్డీ బీవీ శశికళ, డిప్యూటీ తహసీల్దార్ జీ లక్ష్మీనారాయణరెడ్డి, ఏఓ డీ లీలా వసుంధర, ఈఓ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: గుత్తిఅనంతపురం, జీ.వెంకటాంపల్లి, విరుపాపురంలోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలపై ఆరా తీశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున ప్రజలు ఎవ్వరూ గొడవలకు పాల్పడొద్దని హెచ్చరించారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని పలు పోలింగ్ స్టేషన్‌లను శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు నసెక్టార్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, బీఎల్‌ఓలతో కలిసి పరిశీలించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికోన్నతపాఠశాల, నంబర్-1, నంబర్-2 పాఠశాలలు, రైల్వే చందమామ పాఠశాల ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలపై ఆరా తీశారు.

సజావుగా మండల మీట్

నార్పల: ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండలాధ్యక్షుడు నాగేశ్వరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. ముందుగా అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎంపీటీసీలు, సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మల్లేశ్వరయ్య, వెంకటలక్ష్మి ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

డీఆర్‌ఎంను కలిసిన ఐఓసీ డిపో చీఫ్ మేనేజర్



డీఆర్‌ఎంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న చీఫ్ మేనేజర్ నవీన్‌కుమార్

గుంతకల్లు: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీ) చీఫ్ మేనేజర్ కే.నవీన్‌కుమార్ డీఆర్‌ఎం వినీత్‌సింగ్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన డీఆర్‌ఎంకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నక్కనదొడ్డి రైల్వేస్టేషన్ సమీపంలోని ఐఓసీ డిపోకు గూడ్స్ రైళ్ల ద్వారా సరఫరా చేసి ఇంధన రవాణా తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఐఓసీ డిపో చీఫ్ మేనేజర్ డీఎస్పీ శివభాస్కర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి డిపో ఏరియాలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఐఓసీ లైసెన్సర్ జీఏ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా నాదెండ్ల వెళ్లి పింఛన్ల అందజేత



నాదెండ్లలో పింఛన్ సొమ్ము అందిస్తున్న వలంటీర్



పెద్దరంగారెడ్డికి పింఛన్ అందిస్తున్న వలంటీర్

గుత్తి రూరల్: బేతాపల్లి వలంటీర్ రాజేష్ శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం నాదెండ్లకు వెళ్లి ముగ్గురికి పింఛన్ పంపిణీ చేశాడు. వివరాలు.. గ్రామానికి చెందిన బోయగడ్డ అంజినమ్మ, బాయిగడ్డ సంజీవులు, జిగి కృష్ణన్న పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం నాదేండ్లకు కూలీ పనులకు వెళ్లి నెల రోజుల నుంచి అక్కడే ఉండిపోయారు. విషయం తెలుసుకున్న వలంటీర్ రాజేష్ అక్కడకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశాడు. రానూపోనూ దాదాపు 600 కిలో మీటర్లకుపైనే వెళ్లి పింఛన్లు అందజేసిన వలంటీర్‌ను పలువురు అభినందించారు.

తాడిపత్రిటౌన్: వెంకటరెడ్డిపల్లికి చెందిన వలంటీర్ కత్తి గాయత్రి బెంగళూరులో వృద్ధుడికి పింఛన్ సొమ్ము అందజేసింది. వివరాలు.. గ్రామానికి చెందిన పెద్ద రంగారెడ్డి అనారోగ్యంతో బెంగుళూరులోని బంధువుల ఇంట్లో ఇంట్లో వైద్యం తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ గాయతి సొంత ఖర్చులతో శనివారం బెంగళూరు వెళ్లి పెద్దరంగారెడ్డికి పింఛన్ సొమ్ము అందజేసింది. ఆయన వలంటీర్‌తో పాటు సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

6న ఓపెన్ ఎయిర్ జైల్లో వేలం

బుక్కరాయసముద్రం: ఓపెన్ ఎయిర్ జైల్లో ఈ నెల 6న చింత, సపోట ఫలసాయం వేలం పాట నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ చిన్నారావు తెలిపారు. సపోట పంటకు రూ.5 వేలు, చింత పంటకు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టండి



సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న సంక్షేమ సారథి సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన శనివారం మున్సిపల్‌పాలిటీలోని 29వ వార్డులో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు సాయి ప్రతాప్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. గతంలో పథకాల కోసం ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, జన్మభూమి కమిటీ సభ్యుల ఇళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం వలంటీర్ల ద్వారా పథకాలన్నీ ఇంటి గుమ్మం వద్దే అందుతున్నాయన్నారు. సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, వక్ఫ్ బోర్డు కార్యదర్శి బాబాఫకృద్దీన్, నాయకులు ఓబులేసురెడ్డి, విజయభాస్కర్, రాజేష్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

పంక్చర్ షాపులో చోరీ

గుత్తి రూరల్: కరిడికొండ గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న పంక్చర్ షాపులో చోరీ జరిగింది. బాధితుడు షబ్బీర్ తెలిపిన వివరాలు... గ్రామ శివారులో 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన షబ్బీర్ నిర్వహిస్తున్న పంచర్ షాపులో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు చొరబడి రూ.30 వేలు విలువజేసే జాకీలు, ఇతర వస్తువులు ఎత్తుకెళ్లారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు విచారణ చేపట్టారు.

గుత్తి కోటను సందర్శించండి

గుత్తి రూరల్: గుత్తి కోట రెండు వేల ఏళ్ల చరిత్ర కలిగి ఎన్నో అద్భుతమైన కట్టడాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ గుత్తి కోటను సందర్శించాలని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు, గుత్తి కోట సంరక్షణ సమితి కార్యదర్శి వై.రాజశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. అబ్బేదొడ్డి జెడ్పీఉన్నత పాఠశాలలో గుత్తి కోటపై ప్రచారం నిర్వహించారు. సమితి సభ్యులు కాశీరావు, గురుశంకర్, కోటేశ్వరరావు, జ్ఞానేశ్వరరెడ్డి, హెచ్‌ఎం సుంకన్న పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

నార్పల: మండలపరిషత్ కార్యాలయంలో శనివారం బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ దివాకర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, ఎంపీడీఓ రాముడు ఎంపీడీఓ దివాకర్ సేవలను కొనియాడారు.

డయాలసిస్ సెంటర్ మంజూరు



గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి

- మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా డయాలసిస్ సేవలను అందించేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేసింది. ఎస్‌పీఎంయూ-ఎన్‌హెచ్‌ఎం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గుంతకల్లు, రాయదుర్గంతో పాటు రాష్ట్రంలోని మరో 13 ఆస్పత్రుల్లో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొత్తం 15 ఆస్పత్రుల్లో రూ.12.08 కోట్లతో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య కమిషనర్ పేర్కొన్నారు. గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో 5 మెషిన్లతో కూడిన డయాలసిస్ కేంద్రాన్ని అతిత్వరలో ఏర్పాటు చేయనున్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారి సౌకర్యార్థం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేసిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు స్థానికంగా డయాలసిస్ కేంద్రం లేని కారణంగా అనంతపురం, కర్నూలు, బళ్లారి నగరాలకు వెళ్తూ వేలాదిరూపాయలు వెచ్చించి డయాలసిస్ చేయించుకుంటున్నారన్న విషయాన్ని జగనన్న దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెంటనే ఆయన స్పందించి డయాలసిస్ కేంద్రం మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. అతిత్వరలోనే ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయించి ప్రజలకు ఉచితంగా సేవలందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎస్పీ గంగయ్య తదితరులు

తాడిపత్రి అర్బన్: తల్లిదండ్రులు పిల్లలకు(మైనర్లు) వాహనాలు ఇవ్వొద్దని డీఎస్పీ సీఎం గంగయ్య సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం పట్టణంలోని ఆర్టీఓ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీఓ కార్యాలయం వద్ద డీఎస్పీ, ట్రైనీ డీఎస్పీ బి.హేమంత్, ఆర్టీసీ డీఎం శంకర్, ఎంవీఐ రాజగోపాల్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టరీత్యా నేరమన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపినా, సిగ్నల్ జంప్, రాంగ్ రూట్ డ్రైవింగ్ కారణంగా ఇతర వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన వారవుతారన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వాహన యజమానులు చిక్కులు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాన్ని నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇప్పటికే పోలీస్ అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారన్నారు.

టెక్నికల్ కోర్సులతో ఉద్యోగావకాశాలు



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

బుక్కరాయసముద్రం: టెక్నికల్ కోర్సులతో ఉద్యోగాలు పుష్కలంగా లభిస్తాయని బీఎస్‌ఎన్ఎల్ పీజీఎం ముజీబ్ షాషా పేర్కొన్నారు. శనివారం రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్య, శిక్షణ కోసం ఎస్ఆర్ఐటీ కళాశాల, బీఎస్‌ఎన్ఎల్ ఒప్పందం చేసుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడుతూ ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రభుత్వంతో ఆమోదించబడిన టెక్నికల్ కోర్సులతో ఉపాధి నైపుణ్యాలను మెరుగు పరుచడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అనంతపురం బీఎస్ఎన్ఎల్ శిక్షణ కేంద్రం బీటెక్, ఎంటెక్‌లోని ఈసీఈ, ఈఈఈ, సీఎస్ఈ, సీఎస్‌డీ, సీఎస్ఎం విద్యార్థులకు శిక్షణను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కళాశాల టీపీఓ రంజిత్‌రెడ్డి, డాక్టర్ రవిచంద్ర, బీఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

తాడిపత్రి అర్బన్: కేంద్ర బడ్జెట్‌లో రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రైతు సంఘం నాయకులు స్థానిక మహాత్మాగాంధీ సర్కిల్ వద్ద శనివారం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగ రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగానికి తీరని ద్రోహం చేసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. కనీస మద్దతు ధర 50 శాతం ఇస్తామని 2021 డిసెంబర్ 9న మోదీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీని ఇంత వరకు అమలుచేయలేదని, కనీసం వాటిని బడ్జెట్‌లో కూడా ప్రకటించకపోవడం రైతాంగాన్ని మోసగించడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ బందును విజయవంతం చేయాలని కోరారు. రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి రాజారామిరెడ్డి, సభ్యులు జయశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి , పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చిన ఏకైక ప్రభుత్వం



రాఘవేంద్ర కాలనీలో ప్రజల సమస్యలు వింటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: రాష్ట్ర చరిత్రలోనే ప్రజలు మెచ్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుతోపాటు ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేనట్లుగా ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగనన్న దేశ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించారన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ కొట్టే వెంకటరామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శివ ప్రసాద్, నాయకులు సుబ్బారెడ్డి, శంకర్ డీలర్ రాము, సుబ్బయ్య, దండ రాముడు, పుట్లూరు రాజారెడ్డి పాల్గొన్నారు.